విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

12,759 ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర - మచిలీపట్నం : విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని కృష్ణా జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలో శ్రీ కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలియ చెప్పడానికి ఈ కార్యక్రమం ఒక గొప్ప ఉదాహరణ అని అన్నారు. ముఖ్యమంత్రి తన జన్మదినోత్సవాన్ని విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం కోసం జరుపుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. తాము చదువుకునే రోజుల్లో పాఠ్యపుస్తకాలే సరిగ్గా అందుబాటులో లేక ఎంతో ఇబ్బందులు పడేవారమన్నారు. నేడు పేద విద్యార్థులకు సైతం డిజిటల్ విధానంలో విద్యను అందుబాటులోకి తెస్తూ, తరగతి గదుల్లో చెప్పే పాఠాలను ఇళ్లకు వెళ్లాక కూడా పిల్లలు మరింత క్షుణ్ణంగా, సులభంగా నేర్చుకునేందుకు వీలుగా బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్లు ఉచితంగా పంపిణీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే ఎంతో విప్లవాత్మకమైన పరిణామం అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారికా రాము మాట్లాడుతూ, ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను అందించడం దేశ చరిత్రలోనే తొలిసారి అని, విద్యకు ఎంతో విలువిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశానికి ఆదర్శ సీఎం అని కీర్తించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్ పంపిణీ చేయడం ఒక గొప్ప కార్యక్రమని చెప్పారు. విద్యార్థులంతా బాగా చదువుకొని ఉన్నత చదువులు చదువుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ట్యాబ్ లలో ప్రశ్నలు జవాబులు ఉంటాయన్నారు. అనంతరం పదిమంది విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారిణి తాహెరున్నీసా సుల్తానా, గుడివాడ ఆర్డీఓ పద్మావతి సమగ్ర శిక్ష అధికారి శ్రీకాంత్, ఎంపీడీవో దారపు శ్రీనివాసరావు, తాహిసిల్దార్ రెహమాన్, మండల విద్యాశాఖ అధికారి కే టి వి సుబ్రమణ్యం, కౌతవరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బీవీఎస్ఎల్ పద్మావతి, ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీటీసీ దుర్గ, చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు, బాడిగ భాస్కరరావు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మొవ్వమండలంలో రేపు 416 మందికి ట్యాబులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 416 మందికి శ్యాంసంగ్ ట్యాబులు శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ ఎన్. శివశంకరరావు పేర్కొన్నారు, మండలంలోని కూచిపూడి, పెదసనగల్లు, భట్ల పెనుమర్రు, చినముత్తేవి, నిడుమోలు, కాజ, కోసూరు, మొవ్వ హైస్కూళ్ళు, పెదపూడి, నిడుమోలు (ఉర్దూ), మంత్రి పాలెం యూపీ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మొవ్వహైస్కూల్లో పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ జరుగుతుందని చెప్పారు.

టిడ్కో ఇళ్ల పంపిణీ ఎక్కడ కొడాలి నాని : రావి

విశాలాంధ్ర - గుడివాడ : టిడ్కో ఇల్లు డిశెంబర్ 21న పంపిణీ చేస్తామని మాజీ మంత్రి కొడాలి నాని అన్నాడని, నేడు ఎందుకు పంపిణీ చేయలేదని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ప్రశ్నించారు. బుధవారం స్థానిక నైజంపేటలో ఇదేం ఖర్మ మన గుడివాడకు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు మహిళలు ప్రభుత్వంపై వేతిరేకతను రావికి తెలిపారు. ఈ సందర్బంగా రావి మాట్లాడుతూ ప్రజల ఈ ప్రభుత్వం వల్ల పడుతున్న ఇబ్బందులు పోవలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవలన్నారు. ఎప్పుడు బూతులు తిట్లే కొడాలి నాని జగన్‌మోహనరెడ్డి పుట్టినరోజున గుడివాడలో టిట్కో గృహాలు ఇస్తామని నేడు గృహల విషయం మాట్లాడం లేదని పశ్నించారు. నానికి డబ్బు సంపాదించమనే అహరంతో ఉన్నారని, ఓటుకు 5వేల నుండి 10వేల వరకు ఇచ్చి గుడివాడ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు చూస్తునరన్నారు. బుతూలు తిట్టే నానికి గుడివాడ ప్రజలు షాక్ ఇవ్వడం ఖాయమన్నారు. మహిళలకు గౌరవం ఇచ్చే టిడిని గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ జబీన్, షేక్ జానీ షరీఫ్, రబ్బనీ, పోలాసి ఉమా, ముళ్ళపూడి రమేష్, కోలవెన్ను కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టిన సీఎం జగన్

విశాలాంధ్ర-పెడన : ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ చరిత్రలో నిలిచిపోతారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో కూడిన అధునాతన టాబ్స్ ఉచితంగా అందిస్తున్న నేపథ్యంలో బుధవారం మంత్రి జోగి. రమేష్ పట్టణంలో బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 167 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి తహెరా సుల్తానా, మున్సిపల్ చైర్‌పర్సన్ బళ్ళ జోష్నారాణి, బందరు డివైఈవో యు.వి.సుబ్బారావు, పెడన మండల ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్యుతరావు, పెడన మండల విద్యాశాఖ అధికారి బి. మేటిల్డ్ రాణి, బంటుమిల్లి ఎంఈఓ కే ఎస్ వి ప్రసాద్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి. గోపాలరావు, పెడన ఎంపీడీవో, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ కడప బాషా, తదితరులు పాల్గొన్నారు

ప్రజల సంక్షేమమే జగన్న ధ్యేయం : కొడాలి నాని

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న గొప్ప నాయకుడి పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర ప్రజల చల్లని ఆశీస్సులు, దీవెనలు ఇవ్వాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. బుధవారం స్థానిక శరత్ థియేటర్ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను వైకాపా మహిళనేతలు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి యువత అధ్వర్యంలో రక్తదానం శిభిరాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కొడాలి నాని మాట్లాడుతూ జననేత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అతి తక్కువ కాలంలోనే ప్రజలకిచ్చిన వాగ్దానాలను నవరత్నాలు ద్వారా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా మన్ననలు పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గద్దే పుష్పరాణి, పాలేటి చంటి, వెంపటి సైమన్, అల్లం రామోహనరావు, రేమల్లి నీలాకాంత్(పసి), జ్యోతుల సత్యవేణి, పలువురు మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ రెవెన్యూ జేఏసీ ఆధ్వర్యంలో ...

విశాలాంధ్ర-విజయవాడ(టౌన్) : స్థానిక ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ వి.ఎస్ దివాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ తదితరులు ఎంతో అభిమానంగా జగనన్న జన్మదిన వేడుకను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ ఎస్. వెంకటరమణ, గీత ఫౌండేషన్ చైర్ పర్సన్ వి.ఎస్.గీత తదితర వార్డు గ్రామ సచివాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

వేములమడలో వైఎస్సార్ బీమా చెక్కు అందజేత

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం వేముల మడపంచాయతీలో యజమానిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు వైయస్సార్ బీమా చెక్కును అందజేసినట్లు పంచాయతీ కార్యదర్శి ఎం.ఎన్.ఎస్. మూర్తి బుధవారం విలేకరులకు తెలిపారు. పామర్తి అమలేశ్వరరావు చనిపోగా అతని భార్య లక్ష్మీ ప్రసన్నకు?.10 వేలు భీమా చెక్కుని సర్పంచ్ వేములమడ సీతారామయ్య, ఎంపీటీసీ సమ్మెట ఆంజనేయులు అందజేశారని తెలిపారు. వారితోపాటు మాజీ సర్పంచ్ మురారి శ్రీనివాసరావు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ వేములమడ శివకుమార్, వాలంటీర్, డ్వాక్రా లీడర్ లు పాల్గొన్నారు.

చింతయ్యకు ఏపీయూడబ్ల్యూజే నేతల పరామర్శ

విశాలాంధ్ర-గన్నవరం : చిన్న ఆవుటపల్లిలోని పిన్నమనేని హాస్పిటల్‌లో బైపాస్ సర్జరీ చేయుంచుకున్న తోటి మిత్రులు బంటుమిల్లి రిపోర్టర్ చింతయ్యను బుధవారం ఏపీయూడబ్ల్యూజే నేతలు పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఉమ్మడి జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు వెంకట్రావు, ఈ కార్యక్రమంలో నాయకులు మన్నే సాంబశివరావు, మున్నంగి నిరీక్షణరావులు పాల్గొన్నారు.

జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి పట్టిన కర్మ : బచ్చుల

విశాలాంధ్ర-గన్నవరం : ఉంగుటూరు మండలం ఇందుపల్లి మరియు చాగంటిపాడులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ఎమ్మెల్సీ, టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జి బచ్చుల అర్జునుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం రాష్ట్రానికి పట్టిన కర్మ, మీరు గన్నవరం నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యే కావడం నియోజకవర్గానికి పట్టిన కర్మ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి , సీనియర్ నాయకుడు చిరుమామిళ్ళ సూర్యం ,నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి జాస్తి శేషు, ఐటిడిపి మండల అధ్యక్షుడు కొలుసు రవీంద్ర, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి కంచర్ల సూర్య ప్రకాష్ , సోమిశెట్టి నాగమల్లేశ్వరరావు, బెనర్జీ, యోహాన్, గొర్రెపర్తి గంగాధర్, గొర్రె పత్తి చంటి, జంప నాగమల్లేశ్వరరావు, వీర్ల శ్రీనివాసరావు, నాగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి విజేతలుగా విద్యార్థినులు

విశాలాంధ్ర-కూచిపూడి : జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు లో పాల్గొన్న కూచిపూడి నాట్యాచార్యులు డాక్టర్ చింతా రవి బాలకృష్ణ విద్యార్థులు బృందనాట్యంలో జోనల్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి ?25 వేలను బహుమతిగా సాధించుకున్నారు. ఈ విషయాన్ని బాలకృష్ణ బుధవారం కూచిపూడిలో విలేకరులుకు తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన వేడుకల్లో మంగళవారం రాత్రి 25 వేల రూపాయలు చెక్ తో పాటు జ్ఞాపికలను, శాలువాలను రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సెల్వమణి చేతుల మీదుగా తీసుకున్నారని వివరించారు. కూచిపూడి బృందనాట్యంలో లంకా సాయినాగ సుస్మిత, దాసరి ద్రాక్షాయని, పోతురాజు శ్రావ్య గ్రీష్మ, బుర్రా కృష్ణ సునంద శ్రియ, పెద్దింటి జ్యాత్రిక లక్ష్మి, జల్లూరు శరణ్య, విష్ణుభట్ల పూర్ణ లలిత, దాట్ల శ్రీ సాయి వర్షిత వర్మ, ఇమ్మడి హాసిని పాల్గొన్నారని వెల్లడించారు.

జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య పీఠం లో నిర్వహించిన జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు కార్యక్రమం విజేతలకు బుధవారం బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక రాము, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, కూచిపూడి గ్రామ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, కళా పీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, అతిథులుగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లలిత కళలతోనే మానసిక వికాసం కలుగుతుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కళలు, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారనిస్పష్టం చేశారు. ఆయన హయాంలో బందరులో ఫోర్టు, మెడికల్ కాలేజీ ఏర్పాటుకు వందలాది కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధికి దృష్టిదారించారని ఎంపీ పేర్కొన్నారు. కూచిపూడి నుంచి నిడుమోలు మీదుగా డోకిపర్రుకు అభివృద్ధికి దృష్టి సారించామని పేర్కొన్నారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్స్ విభాగంలో సాధించిన వివిఎస్ఎస్ వాగ్దేవి ప్రసాద్, జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించిన ఎస్ చందు శ్రీ, సబ్ జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం సాధించినకే దివిజననాగ సంకీర్తనలతో పాటు విజేతలు అందరికీ మెమోంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం నాట్య కళాపీఠంతరఫున అతిథులను సత్కరించారు.

గోకరాజుపల్లిలో 'తానా' సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-వీరులపాడు: తానా చైతన్య స్రవంతిలో భాగంగా తానా అపలాచియన్ రీజియన్ సమన్వయకర్త నాగ పంచుమర్తి తన స్వగ్రామమైన వీరులపాడు మండలంలోని గోకరాజుపల్లిలో సుమారు పది లక్షల రూపాయలు ఖర్చు పెట్టి పెద్ద ఎత్తున పలు సేవాకార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ నెల 22న ఉదయం 8 గంటలకు ప్రారంభమవనున్న ఈ మెగా ఉచిత వైద్య శిబిరాలతో సేవాకార్యక్రమాలు ఊపందుకోనున్నాయి. ఇందులో క్యాన్సర్ స్క్రీనింగ్, నేత్ర పరీక్షలు, కళ్ళ జోడులు, దంత పరీక్షలు, జనరల్ మెడిసిన్, గుండె పరీక్షలు మరియు ప్రసూతి పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే తానా చేయూత ప్రాజెక్ట్ ద్వారా 56 మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, తానా ఆదరణ ప్రాజెక్ట్ ద్వారా 15 సైకిళ్ళు, మహిళలకు 15 కుట్టు మిషన్లు, వికలాంగులకు 6 ట్రై సైకిళ్ళు మరియు తానా రైతు కోసం ప్రాజెక్ట్ ద్వారా రైతులకు 100 కిట్లు, 10 పవర్ స్ప్రేయర్లు ఇవ్వనున్నారు.పెద్ద ఎత్తున ఒకే రోజు ఒకే చోట నిర్వహిస్తున్న ఈ మెగా ఉచిత సేవాకార్యక్రమాలలో గోకరాజుపల్లి చుట్టుపక్కల ప్రాంతాలవారు అందరూ పాల్గొని తానా సేవలను వినియోగించుకోవాలని తానా తరపున అపలాచియన్ రీజియన్ సమన్వయకర్త నాగ పంచుమర్తి కోరారు.

జుజ్జూరు పీఏసీఎస్ అధ్యక్షుడికి పితృ వియోగం

విశాలాంధ్ర-వీరులపాడు: జుజ్జూరు గ్రామ పిఏసిఎస్ అధ్యక్షుడు పూల రాంబాబు తండ్రి పూల గోపాలరావు బుధవారం అనారోగ్యంతో మరణించారు .మంగళవారం రాత్రి అధిక రక్తపోటుతో విజయవాడలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా బుధవారం ఉదయం మరణించాడు. గోపాలరావు మృతికి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు లు తమ దిగ్భ్రాంతి ని వ్యక్తం చేశారు. గోపాలరావు భౌతికదేహాన్ని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సందర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. గోపాలరావు భౌతిక దేహాన్ని షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, జడ్పిటిసి సభ్యురాలు కీర్తి సౌజన్య, వైఎస్ఆర్సిపి కన్వీనర్ ఆవుల రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్తారెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, సాయిబాబు, మండల వైకాపా సీనియర్ నాయకులు తదితరులు భౌతిక దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

రైతులకు వెన్నుముకగా సొసైటీలు
ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తోటచర్లలో రూ.24. లక్షల 65 వేలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో బుధవారం ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విఫ్ జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని. ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ సీఎం జగన్ సహకారం రంగాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రైతు లకు విత్తనం మొదలు విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని రకాలసేవలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు. నాగేశ్వర రావు. డై రెక్టర్ లు కొమ్మినేని. రవిశంకర్.గింజుపల్లి. రవి.గ్రామ సర్పంచ్. కున్న గుంట్ల. రాములమ్మ. ఎంపిపి. మార్కపూండి. గాంధీ. జెడ్ పి టీ సి. ఊట్ల. నాగమణి. సొసైటీ అధ్యక్షులు కుంట ముక్కల. శ్రీనివారరావు.మండలవైసీపీ పార్టీ అధ్యక్షులు ఊట్ల. నాగేశ్వర రావు. మాజీ ఎంపిపి. గుడపాటి. శ్రీనివాసరరావు, మైనింగ్ కోర్పొరేషన్ డైరెక్టర్. బత్తుల. రామారావు. గింజుపల్లి. శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

మట్టి ట్రాక్టర్ల స్వాధీనం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను విస్సన్న పేటలో బుధవారం అధికారులు పట్టుకున్నారు. రెడ్డిగూడెం మండలం నుంచి విస్సన్నపేటకు మట్టి తరలిస్తుండగా, అధికారులు అడ్డుకుని, నాలుగు ట్రాక్టర్లను పట్టుకుని, స్వాధీనం చేసుకున్నారు. ఉన్నతాధికారులకు సమాచారమందించి, వారి ఆదేశానుసారం చర్యలు తీసుకోనున్నట్లు తహశీల్దారు కె.లక్ష్మి తెలిపారు.

సురేష్ హౌస్ అరెస్టు

విశాలాంధ్ర-గుడివాడ : దళితుల అందవలసిన ఎస్సీ నిధులు, 27 సంక్షేమ పథకాలను నిలవుదల చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ఇంటిని ముట్టడి కార్యక్రమానికి వెళ్ళకుండ పంతగాని సురేష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ పథకాలు పునరుద్దించాలని కోరుతూ పివిరావు మాలమహానాడు అధ్వర్యంలో తాడేపల్లి సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి జిల్లా అధ్యక్షుడు పంతగాని సురేష్‌ను పోలీసులు హౌస్ అరెసు చేశారు. ఈ సందర్బంగా సురేష్ మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను నిలవుదల చేయాలేరన్నారు. ఎస్సీ సంక్షేమ పథకాలను అమలు చేయకపోతే మాలల సత్తా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు.

ఉప్పలపాటి ఆశీర్వాదంకు డాక్టరేట్

విశాలాంధ్ర-గుడివాడ : విశేష సేవలు అందించిన ఉప్పలపాటి ఆశీర్వాదంకు గౌరవ డాక్టరేట్‌ను బీజలల్ ఎపిస్కోపల్ డయాసిస్ బిషప్ దేవరపల్లి ఏలిషారాజు బుధవారం అందజేశారు. ఉప్పలపాటి ఆశీర్వాదం గుడివాడ పట్టణంలో పాస్టర్లుకు, వృద్దులకు, చర్చి నిర్మాణలకు అర్ధిక సహయం అందిచినందుకు గౌరవ డాక్టరేట్ అందిచడం అభినందనీయమాని పలువురు పాస్టర్లు అభినందిచారు.

విద్యుత్ షాక్‌తో వృద్ధురాలి మృతి

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి జగనన్న కాలనీలో నిర్మించే ఇంటిని తడపటానికి వెళ్లిన వృద్ధురాలు కరెంట్ షాకుతో విగతజీవిగా మారిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం తన కుమార్తె తోట లక్ష్మికి కూచిపూడి జగనన్న కాలనీలో నివేశన స్థలం ఇచ్చారు. దానిలో ఆమె ఇల్లు నిర్మించుకుంటోంది. ఆ ఇంటిని తడపటానికి వెళ్లిన కాసవరపు పార్వతి(58)కి విద్యుత్ ప్లెగ్గుపెట్టి స్విచ్ వేసే టైం లో కరెంట్ షాక్ కొట్టింది. దాంతో ఆమె కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుమార్తె, మనుమరాలు కన్నీటి మున్నీటిగా విలపించడం చూపరులను కలచి వేసింది. సమాచారం తెలుసుకున్న కూచిపూడి పోలీసులు, సచివాలయ మహిళా పోలీసు సంఘటనా స్థలానికి చేరుకుని సమాచారం సేకరించారు.

సర్టిఫికేషన్‌కు సహకరించండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 64 డివిజన్లలో బహిరంగ మల, మూత్ర విసర్జన జరగట్లేదని, సీవర్ వాటర్‌ను శుద్ధిచేసి మరల వినియోగించుకోవడంపై విజయవాడ నగర పాలక సంస్థ 2వ సారి స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో వాటర్ ప్లస్ సర్టిఫికేషన్‌కు దరఖాస్తు చేస్తున్నందున ఏ వ్యక్తికి లేదా వ్యక్తులకు అభ్యంతరాలు ఉంటే ఈ ప్రకటనను జారి చేసిన రోజు నుండి 15 రోజులలోపు తెలపాలని సంబందిత అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యంతరాలను 8181960909 నంబరుకు తెలపాలని నగర పాలక సంస్థ అధికారులు తెలిపారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : మంగళగిరి ఎన్నారై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పాండురంగారావును ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డిరామ్, మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఇరువురు ఆసుపత్రి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధైర్యపడవద్దు అని మేమున్నామని పాండురంగారావు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పాండురంగారావుకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లతో చర్చించారు. డాక్టర్ల పర్యవేక్షణలో వైద్యం తీసుకోవాలని పాండురంగారావుకు సూచించి కంగారు పడాల్సిన అవసరం లేదని త్వరలోనే పాండురంగారావు కోలుకుంటారని కుటుంబ సభ్యులలో ధైర్యాన్ని నింపారు. ఆస్ట్రేలియా ఎన్నారై , ఐటీ టీం సమీకరించిన నగదుకు జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ్ 20వేల రూపాయలు, జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ 20వేల రూపాయలు కలిపి మొత్తం ఒక లక్ష యాభై వేల రూపాయల చెక్కును క్యాన్సర్ బారిన పడిన జనసైనికుడైన పాండురంగారావుకు నాయకులు అందజేసి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని పాండురంగారావు, కుటుంబ సభ్యులకు భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, వివేక్, విన్నకోట శ్రీకాంత్,తోట రాజేష్, వేముల చక్రి, మైకేల్, మణికంఠ, యశ్వంత్ వివిధ స్థాయిలో ఉన్న జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు పాంచజన్యం మృతి

విశాలాంధ్ర-మోపిదేవి : సీనియర్ పాత్రికేయులు కోసూరు పాంచజన్యం బుధవారం మృతి చెందారు. విధి నిర్వహణలో ఉండగా ఒక్కసరిగా కుప్ప కూలి పోయారు. హుటా హుటిన అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా, మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించే క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందారు. మండల పరిధిలోని కోసూరువారిపాలెం గ్రామంలో జరిగిన పాంచజన్యం అంతిమయాత్ర సందర్భంగా వారి కుటుంబసభ్యులను దివిసీమకు చెందిన పలువురు జర్నలిస్టులు, ప్రజాశక్తి యాజమాన్యం పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పాంచజన్యం అంతిమయాత్రలో దివి జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పుట్టి శ్రీనివాసరావు, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ఐజేయు సభ్యులు పెరవలి రవిశేఖర్, ఏపీడబ్ల్యూజే దివి యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మిడిశెట్టి వెంకట్, గడ్డిపాటి సుధీర్ బాబు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు అడపా సాయిబాబు, చల్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పేరం మధుసూధనరెడ్డి, షేక్ ఇజాజ్ అహ్మద్, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఆర్.సుబ్రహ్మణ్యేస్వరరావు, పెనుమాక సద్గుణరావు, ఉప్పాల సుబ్బారావు, కొండపల్లి శ్రీనివాసరావు, కోట యూరి గగారిన్, కుంపటి బాబూరావు తదితరులు పాల్గొని సహచర జర్నలిస్ట్ కు నివాళులర్పించారు.

ఆటల్లో సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ : చదువులోనే కాదు ఆటలలోనూ తామే ముందున్నామని నిరూపించారు వీరమాచినేని పద్దయ్య సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు. డిసెంబర్ 14, 15వ తేదీలలో నలందా విద్యానికేతన్ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అంతర పాఠశాలల ఆటల పోటీలలో వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బహుమతుల పంట పండించారు. పరుగు పందెం, రిలే , చెస్, బాస్కెట్‌బాల్, లాంగ్ జంప్ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఎస్ఎస్ఎం పబ్లిక్ స్కూల్‌లో డిసెంబర్ 17, 18 తేదీలలో నిర్వహించిన మాంట్‌ఫోర్ట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో భాగంగా సిద్ధార్థ విద్యార్థుల బ్యాట్‌మెంటన్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్‌బాల్, డిస్కస్ త్రో వంటి విభాగాల్లో తమ సత్తా చూపించి, అనేకమతులు పొందారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మేడ సీతారామయ్య, వైస్ ప్రిన్సిపాల్ రోజ్ మేరీ , ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి పతకాలను అందజేసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు టేబుల్ టెన్నిస్ బాలబాలికల , బాస్కెట్ బాల్ బాలల బ్యాట్‌మెంటెన్ బాలబాలికల విభాగాల్లో గెలుపొందిన ఐదు ట్రోఫీలను ప్రిన్సిపాల్ మేడ సీతారామయ్యకు అందచేశారు.

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పేద విద్యార్థులకు సైతం డిజిటల్ విధానంలో విద్యను అందుబాటులో తెస్తూ పాఠ్యాంశాలను మరింత సులభంగా అర్థమయ్యే రీతిలో రూపొందించిన ట్యాబ్‌లను ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లోని 8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు బైజూస్ ప్రీలోడెడ్‌కంటెంట్‌తో రూపొందించిన శామ్‌సంగ్ ట్యాబ్‌ల ఉచిత పంపిణీ కార్యక్రమం స్థానిక సత్యనారయణపురం ఎకేటీపీ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్, ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానంలో సంస్కరణలను తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా అన్ని మౌలిక వసతులు, విద్యా బోధన కల్పిస్తుందన్నారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, విద్యా కానుక, అమ్మఒడి వంటి పథకాలకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.688 కోట్లు ఖర్చు చేసిందన్నారు. విద్యారంగంలో చదువుతో పాటు సాంకేతికంగా అనేక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. పాఠ్యాంశాలు విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే రీతిలో వీడియో, ఆడియో, త్రీ డైమన్షన్‌తో బోధన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతూ శైలజారెడ్డి, డీఇవో సీవీ.రేణుక, కార్పొరేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరంలో 4227 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవం సందర్భంలో అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించేందుకు సీబీఎస్‌సీ సిలబస్‌లో భాగంగా విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని స్కూల్స్‌కు చెందిన మొత్తం 4227 మంది 8వ తరగతి విద్యార్థులకు బుధవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. నగరంలోని మూడు సర్కిల్స్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గంలో గాంధీజీ మున్సిపల్ స్కూల్, సెంట్రల్ నియోజకవర్గంలోని సత్యనారాయణపురం ఏకేటీపీ హైస్కూల్, తూర్పు నియోజకవర్గంలోని కృష్ణలంక ఏపీఎస్ఆర్ఎంసీ హై స్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు మొత్తం 524 ట్యాబ్‌లు పంపిణీ చేశారు. పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, అసిస్టెంట్ కమీషనర్ వెంకారేశ్వరరావు, స్కూల్ సూపెర్వైసర్ ఎండీ హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు నీరజ ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు 64 ట్యాబ్‌లు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎన్టీఆర్ జిల్లా డీఇఓ సీవీ.రేణుక, డిప్యూటీ మేయర్ అవుతు శైలజ రెడ్డి, 33వ డివిజన్ కార్పొరేటర్ వల్లూరి ఎన్.డి.ఎస్.ఎస్.మూర్తి, 63వ డివిజన్ కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ ఏకేటీపీఎంసీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సూపెర్వైజర్ సైదాతో కలిసి ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 370 ట్యాబ్‌లు పంపిణీ చేశారు. తూర్పు నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి, 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల నరసకుమారి, 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి, జోనల్ కమిషనర్ డాక్టర్ ఏ.రవిచంద్, ప్రధానోపాధ్యాయులు రమేష్ ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు 70 ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

శ్రీనివాసరామానుజన్ స్ఫూర్తిగా గణితంలో పట్టు సాధించాలి

ప్రతీ విద్యార్థి శ్రీనివాసరామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకొని గణితంలో పట్టు సాధించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఈనెల 22వ తేదీన ప్రఖ్యాత గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ జయంతిని పురస్కరించుకొని నేషనల్ మ్యాథమెటిక్స్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా స్థానిక కొత్తపేటలోని కాకరపర్తి భావన్నారాయణ కళాశాలలో మ్యాథమెటిక్స్ అండ్ స్టాటస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించే మాతోఫిలియా-2022ను కలెక్టర్, సమాచార హక్కు చట్టం కమీషనర్ యు.హరిప్రసాద్‌రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ మన దేశానికి చెందిన గణిత శాస్త్ర వేత్త ప్రపంచ ప్రఖ్యాతి గణిత మేధావుల్లో ఒకరైన శ్రీనివాసరామానుజన్ అయ్యంగార్ చిన్న వయసులోనే గణితంపై ప్రతిభ కనబరిచే వారని గుర్తు చేశారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ యు.హరిప్రసాదరెడ్డి మాట్లాడుతూ గణితం పట్ల ఆసక్తి పెంచుకుని గణితంపై అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. గణితాన్ని అర్థం చేసుకుంటే అంత సులువైన సబ్జెక్టు మరొకటి లేదని, గణితాన్ని చూసి భయపడకూడదని ఫండమెంటల్ ఫార్ములాలపై పట్టు సాధిస్తే ఎటువంటి కృష్టతరమైన సమ్స్ అయినా సులువుగా చేయగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు టీ.షేషయ్య ప్రిన్సిపల్ వి.నారాయణరావు, మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ ఎం.లక్ష్మీప్రసన్న, కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ రామకృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవాలి

సిలబస్‌లోని అన్ని సబ్జెక్టులకు సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రణాళిక బద్ధంగా చదివి పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్థానిక లెనిన్ సెంటర్లోని బాబు జగజ్జీవన్‌రావ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లోని ఏపీ స్టడీ సర్కిల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమం, ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో పోలీస్ ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులకు బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా అధికారి బీవీ.విజయభారతి, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి లక్ష్మీదుర్గ, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం.రుక్మాంగదయ్య, జిల్లా ఉపాధికల్పనాధికారి డాక్టర్ పీవీ.రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

సీపీకి జి.కోటేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటాకు సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సహాయకార్యదర్శి నక్కా వీభద్రరరావులు బుధవారం కమిషనర్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

17వ డివిజన్‌లో సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కృష్ణలంక 17వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌లోని శాంపిల్ బిల్డింగులో ఉన్న 79వ వార్డు సచివాలయంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామిరెడ్డి కేక్ కట్ చేసిన మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మండల కేంద్రానికి కావాల్సిన అన్ని హంగులు వీరులపాడుకు ఉన్నాయి

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రానికి కావలసిన అన్ని హంగులు వీరులపాడుకు ఉండగా వేరొక ఆలోచన చేయటం దుర్మార్గపు చర్యని సీపీఐ సీనియర్ నాయకులు వట్టికొండ చంద్రమోహన్ అన్నారు. మండల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం మార్పు కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న పోరాటంలో భాగంగా బుధవారం ఆరవ రోజుకు రిలే నిరాహార దీక్షలు చేరుకున్నాయి. వీరులపాడు గ్రామానికి చెందిన మహిళలు ఎక్స్ ఎంపీపీ వట్టికొండ సుజాత,కోడూరు నాగమణి, వాసిరెడ్డి కోమలి, పాటిబండ్ల విజయ లక్ష్మి,వాసిరెడ్డి మాధవి,వాసిరెడ్డి సుశీల, వాసిరెడ్డి రాధాకుమారి, దామాల చెన్నమ్మ లు ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ రిలే నిరాహారదీక్షకు సీపీఐ నందిగామ నియోజకవర్గం ఏరియా కార్యదర్శి చుండూరు సుబ్బారావు తన సంఘీభావాన్ని తెలిపారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

విశాలాంధ్ర-తిరువూరు : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తుందని ఎమ్మెల్యే రక్షణ నిధి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన లాప్ టాప్ లను ఎమ్మెల్యే రక్షణ నిధి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లమాధ్యమం ప్రవేశ పెట్టడంతో సిబిఎస్ఈ సిలబస్ ను ప్రారంభిస్తున్నారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు ఆన్లైన్ తరగతులు, వీడియో, పాటల ద్వారా బోధన రాష్ట్రంలో పేద పిల్లలందరికీ ఉపయోగపడుతుందన్నారు. తిరువూరు ఏఎంసీ చైర్మన్ నాగ నర్సిరెడ్డి, నాలుగు మండలాల జడ్పిటిసి సభ్యులు యరమల రామచంద్రారెడ్డి, లోకేష్ రెడ్డి, శామ్యూల్, భూక్యా గన్యా, ఎంపీపీ లు వనజాక్షి,గద్దల భారతి, నగర పంచాయతీ చైర్పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైఎస్ చైర్ పర్సన్లు వెలుగోటి విజయలక్ష్మి, గుమ్మ కోటేశ్వరి, నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు తంగిరాల వెంకటరెడ్డి, పరసా శ్రీనివాసరావు, మోదుగు ప్రసాదు, మంజుల, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు ఏరువ ప్రకాశ్ రెడ్డి, గుంటూరు మస్తాన్, మస్తాన్ బి,పార్టీ నాయకులు వెలుగోటి ఆదినారాయణ, వాళ్ల సురేష్, రఫీ, జాకీర్, రాజమహమ్మద్, మస్తాన్, నాగుల్ మీరా, మొహిద్దిన్, వినోద్, పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌గా కోటేరు మల్లీశ్వరి నియామకం

విశాలాంధ్ర-వీరులపాడు: వీరులపాడు, కంచికచర్ల మండలాల ఏఎంసి చైర్మన్ గా అల్లూరు గ్రామానికి చెందిన కోటేరు మల్లీశ్వరిని నియమిస్తూ విడుదల చేసిన ఉత్తర్వులను నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ లు చేతుల మీదగా నియామక పత్రాన్ని అందజేసినట్లు వైఎస్ఆర్సిపి సీనియర్ నేత కోటేరు సూర్యనారాయణ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తమకు లభించినందుకు మొండితోక బ్రదర్స్ కు కోటేరు లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సాధికారపై లక్ష్యంగా ప్రభుత్వం నామినేటెడ్ పదవులలో 50% రిజర్వేషన్ మహిళలకు కల్పించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎపీవీపీ మాల్ పై నుండి దూకి యువకుడి మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): పీవీపీ మాల్ ఐదో అంతస్తు నుంచి కిందకి దూకి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం ఈ ఘటన మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మృతుడు మాల్ బార్బీ క్యూ లో పనిచేసే ఒరిస్సాకి చెందిన దాస్ గా పోలీసులు గుర్తించారు. ఘటనకు ముందు బార్బీ క్యూ సహా ఉద్యోగి తో వివాదం జరిగిందని తెలిసింది. దాస్ ని బార్బీ క్యూ యజమాని మందలించినట్టు సమాచారం సూసైడ్ చేసుకున్నాడా, ఎవరైనా కిందకు తోసేశారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టిన చేపట్టారు. మృతదేహం పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఢిల్లీ నుంచి అమరావతికి చేరుకున్న రైతులు

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ ఉద్యమం చేపట్టిన రైతులు తమ గోడును ఢిల్లీ పెద్దలకు తెలియజేసేందుకు ఢిల్లీ వెళ్లిన రైతులు బుధవారం విజయవాడ చేరుకున్నారు. వారికి స్థానిక నాయకులు విజయవాడ రైల్వే స్టేషన్‌లో స్వాగతం పలికారు. 'ధరణి కోట నుంచి ఎర్రకోట వరకు' పేరుతో రాజధాని అమరావతి ఉద్యమంలో భాగస్వాములైన అన్ని జేఏసీల ప్రతినిధులు, రైతులు, మహిళలు కలిసి వారం రోజుల క్రితం ఢిల్లీకి బయలులేరి వెళ్లారు. జంతమర్ మంతర్ వద్ద నాలుగు రోజులు దీక్షలు చేశారు. రాజధాని అమరావతిని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే రాజధాని అమరావతికి కేటాయించిన కేంద్ర ప్రభుత్వ సంస్థలను త్వరితగతిన ప్రారంభించాలంటూ ఆయా శాఖల కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో తమ ఉద్యమానికి పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయని తెలిపారు. రైతు జేఏసీ కన్వీనర్ సుధాకర్, అమరావతి బహుజన జేఏసీ అధ్యక్షుడు బాలకోటయ్య, మహిళా జేఏసీ నేతలు సుంకర పద్మశ్రీ, శిరీష తదితరుల నేతృత్వంలో రైతుల బృందం ఢిల్లీ నుంచి అమరావతికి చేరుకున్నారు.

మేలైన సాగుపద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-తిరువూరు: రబీ వరిలో మేలైన సాగు పద్ధతులు పాటించి, అధిక దిగుబడులు సాధించాలని తిరువూరు వ్యవసాయ సహాయ సంచాలకులు డాక్టర్ జీ కెన్నడి రైతులకు సూచించారు. మండలంలోని మునుకుళ్ళలో బుధవారం జీఏపీ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. క్షేత్ర సందర్శనలో పాల్గొన్న ఆయన దాళ్వా వరినాట్లలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. నారు మడులలో జింక్ లోపం కనిపిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపి నారుపై పిచికారీ చేయాలన్నారు. నారు పీకేటప్పుడు వారం ముందు కార్బొఫ్యూరాన్ 3జీ గుళికలు 160 గ్రాములు సెంటు నారుమడికి చల్లినట్లైతే కనీసం 30 రోజుల వరకూ పంటలను ఆశించే పురుగుల నుంచి కాపాడుకోవచ్చని ఏడీఏ తెలిపారు. వరినారు చివర్లను తుంచి నాటడం వలన చీడపీడల ఉధృతి తగ్గుతుందని, సాళ్ళ మధ్యలో కాలిబాటలు తీయడం వల్ల మొక్కలకు గాలి, వెలుతురు సమృద్ధిగా అందుతుందన్నారు. వేరు వ్యవస్థ బలపడటమే కాకుండా, పైరు ఏపుగా పెరుగుతుందని, సుడిదోమ ఆశించడానికి అవకాశం ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి పద్మ, వీఏఏ లు, రైతులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : భట్రాజు లను హేళన చేస్తున్న వారికి భట్రాజ పొగడ్తలు అనే పదాన్ని ప్రభుత్వం నిషేధిస్తూ జీవో జారీ చేసినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ బట్టరాజ సంఘం, బట్టరాజ కార్పొరేషన్ సంయుక్తంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అధ్యక్షులు కూరపాటి కొటం రాజు తెలియజేశారు. బుధవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తదనంతరం దివ్యాంగులకు దుప్పట్లను, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆయన మాట్లాడుతూ తమ కుల సంఘానికి కార్పొరేషన్ ను కేటాయించి కార్పొరేషన్ చైర్మన్‌గా గీతాంజలి దేవిని నియమించటం అభినందనీయమని కొనియాడారు.అనంతరం ఏపీ బట్టరాజ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కూరపాటి గీతాంజలి మాట్లాడుతూ తనను కార్పొరేషన్ చైర్మన్ చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పచ్చదనం పర్యావరణానికి మేలు చేస్తుంది

విశాలాంధ్ర-తిరువూరు: పచ్చదనం పర్యావరణానికి మేలు చేస్తుందని అక్షర సాయి విద్యాసంస్థల డైరెక్టర్ ఏ ఆర్ ధనుంజయ అన్నారు. కల్పతరోహ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా బ్రహ్మకుమారిస్ ఈశ్వరి విశ్వవిద్యాలయం, సాయి డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అభివృద్ధి పేరుతో విచక్షణా రహితంగా చెట్లను నరకడం వల్ల వాయు కాలుష్యము రోజురోజుకీ పెరుగుతున్న దృష్ట్యా, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ధనుంజయ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పీవివిజి బ్రహ్మచారి, బ్రహ్మకుమారి వింధ్య, చారుమతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలను గురువారం వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మండలకేంద్రమైన విస్సన్నపేట వైఎస్ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి కేక్ కత్తిరించి, వేడుకలు నిర్వహించారు. డీసీసీ సభ్యురాలు భూక్యా రాణి, ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి, సర్పంచి ఎస్.నాగమల్లేశ్వరి, మండల నాయకులు ఎన్‌వి.కుటుంబరావు, ఓలేటి దుర్గారావు, అనుమోలు శివబాజి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయా గ్రామాల నేతలు, సర్పంచులు ఈ వేడుకలను నిర్వహించారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఏ కొండూరు : చీమలపాడులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను గ్రామ పార్టీ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు ముఖ్య మంత్రి పుట్టినరోజును కోలాహలంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొర్ల లక్ష్మి సాంబశివరావు ఎంపీటీసీ సభ్యురాలు కోలా నాగమణి గ్రామ పార్టీ అధ్యక్షుడు బెజవాడ నాగ కృష్ణ పిఎసిఎస్ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు ఏఎంసీ డైరెక్టర్ ఎం వెంకటనారాయణ, జడ్పిటిసి సభ్యుడు భూక్య గనియ పాల్గొన్నారు

కమిషనర్‌పై చర్యలు తీసుకునే వరకు నిరసనలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పలాస కాశీబుగ్గ మునిసిపల్ కమీషనర్ రాజగోపాల్ వేధింపుల కారణంగా అక్కడ పని చేస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్ శివలక్ష్మి ఆత్మహత్యయత్నానికి గురైన కారణంగా ఆమెకు మద్దతుగా విజయవాడ నగర పాలక సంస్థలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్స్, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు. ఈ విషయంపై రాష్ట్ర అసోసియేషన్ ద్వారా కమీషనర్ అండ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌ను కలిసి బాదదిత కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని లేకుంటే అప్పటివరకు వివిధ దశల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అసోసియేషన్ నాయకులు, సభ్యులు తెలిపారు.

రోటరీ మిడ్ ఆధ్వర్యంలో దంత పరీక్షలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : 50 సంవత్సరాలు పైబడినవారందరికీ రోటరీ మిడ్ టౌన్ వారి సౌజన్యంతో ప్రతి గురువారం ఉదయం 9 గంటల నుండి సా. 5 గంటల వరకు 2023 జూన్ నెలాఖరు వరకు బి.ఆర్.టి.ఎస్. రోడ్లోని స్వర స రీపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ నందు ఉచిత దంత పరీక్షల సౌకర్యం కలగజేస్తున్నట్లు రోటరీ మి డ్ టౌన్ అధ్యక్షులు మాగంటి కృష్ణ ప్రభు పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దంతాల పట్ల తీ సుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంలో పోస్టర్ను విడుదల చేశారు. హెల్తీ టీత్ హ్యాపీ స్మైల్స్ నినాదంతో ప్రజలందరికీ అవగాహన కల్పిం చడం, అందరికీ ఆధునిక దంత వైద్య చికిత్సలు అందించడం ప్రధాన కర్తవ్యంగా తెలిపారు. దంత వై ద్య నిపుణులు ఎస్.వి. కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు అతి తక్కువ రేడియేషన్ క ల డిజిటల్ ఎక్స్రే, నోటి దుర్వాసన, చిగుళ్ళ నుండి రక్తం కారుట, గార పట్టిన పళ్ళు, గుట్కా, రంగు మారిన పళ్ళకు ఆల్ట్రా సోనిక్ స్కేలింగ్ మరియు బ్లీచింగ్ చికిత్సలు, అత్యాధునిక పద్ధతిలో రూట్ కెనాల్, ఎత్తు వంకర పళ్ళకు చికిత్సలు, చిన్న పిల్లలలో దంత వైద్య చికిత్సలు, పళ్ళు లేని వారికి ఇంప్లాం ట్స్, జిర్కోనియా, సిరామిక్తో ఫిక్స్ పళ్ళు, ఆటోక్లేవ్, యువి కేబినెట్, కెమికల్ క్లీనింగ్, 100 శాతం స్టెరిలై జేషన్, చిగుళ్ళ వ్యాధులకు లేజర్ చికిత్సలతో ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలపారు. ఈ వై ద్య సేవలు 50 సంవత్సరాలు పైబడిన వారందరికి ప్రతి గురువారం ఉచిత ఓపి సౌకర్యం తన వంతు సహాయార్థం అందిస్తున్నట్లు తెలిపారు. హెల్ప్ లైన్ 83414 43577, 95318 27999 నెంబర్లనందు సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర సూపర్ స్పెషాలిటీ మేనేజింగ్ డైరెక్టర్, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ జి. అ వినాష్, హాస్పిటల్ సిఈవో డాక్టర్ వి. వెంకట్, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.వి. కృష్ణ చై తన్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ బాధిత కుటుంబాలకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-విజయవాడ : నవజీవన్ బాల భవన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రంలో హెచ్‌ఐవీ బాధిత కుటుంబాలకు పౌష్టికాహార పంపిణి కార్యక్రమాన్ని బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్ మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని మనము తీసుకుంటే మన ఆరోగ్యము పెంపొందించి, అనారోగ్యపాలు కాకుండా మనల్ని శక్తివంతముగా ఉంచి జీవనపరిమాణము మెరుగవుతుందన్నారు. మనం తీసుకునే ఆహారంలో సమతుల్యతా, వైవిధ్యం, పరిమితంగా ఆహారం తీసుకునే పద్ధతులు అలవాటు చేసుకోవాలని సూచించారు. శృతిమించిన స్థాయిలో కేలరీలు లేదా ఒకే తరహా పోషకాన్ని అతిగా తీసుకోకుండా వైవిధ్య భరితం అయిన ఆహారాన్ని తీసుకోవాలని చెప్పారు. ఫాదర్ సంజయ్ మాట్లాడుతూ జీవితంలో మనకి చావు, పుట్టుక తెలియని విషయాలన్నారు. బ్రతికినంత కలం ఆరోగ్యంతో బ్రతకాలని అందరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడం సంతోషకరం అన్నారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మన శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ బాగా బలహీన పడిపోతే ఇన్ఫెక్షన్స్ రోగాల బారిన పడతాం అన్నారు. శరీరాన్ని ప్రొటెక్ట్ చేసే శక్తిని కోల్పోతుందన్నారు. ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి ని పెంపొందించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకొని సీడీ 4 కౌంట్ పెంచుకోవాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో సైకాలజిస్ట్ జి అనూష, కౌన్సిలర్ సిహెచ్ ప్రసన్న కుమారి, జోనల్ కోఆర్డినేటర్స్ డి. శ్రీవల్లి, ఎఫ్ మమతా, జె వాణి, వాలంటీర్స్ శ్రీనివాసరావు, హైమావతి, రాణి, దుర్గా , హెచ్‌ఐవీ బాధిత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో అంచితాకి రజతం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 11 నుంచి బెంగుళూరులో జరిగిన నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో విజయవాడ శారదా విద్యాసంస్థల విద్యార్థి అంచితా ఆర్ పాయ్ రజత పతకాన్ని సాధించినట్లు శారదవిద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై. శారదదేవి తెలిపారు. నేషనల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో రోడ్-1 విభాగంలో రజత పతకాన్ని సాధించిన అంచితా ఆర్‌పాయ్ శారదా కళాశాలలో సీనియర్ ఇంటర్ ఎంపీసీ చదువుతున్నాడు. ఈ సందర్భంగా శారదవిద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదదేవి మాట్లాడుతూ తమ విద్యార్థిని అంచితా ఆర్ పాయ్ జాతీయ వ్యాప్తంగా జరిగిన రోలర్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీలలో వెండిపతాకాన్ని సాధించడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. అటు చదువుతో పాటు ఇటు ఆటలలో కూడా విద్యార్థులు ఆసక్తిని చూపించాలని, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి పోటీలలో కూడా పాల్గొని ప్రథమ స్థానాన్ని రాణించాలని అంచితా పాయ్‌ని అభినంధించారు. పోటీలలో పాల్గొనడం వలన మంచి ఆరోగ్యాన్ని, వినోదాన్ని ఆహ్లాదకరమైన మానసిక ఆనందాన్ని పొందవచ్చని కళాశాల అడ్వైజర్ ఈ యస్ అర్ కె ప్రసాద్, కళాశాల జి.యమ్ జి.వి. రావు అన్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అంచితా పాయ్‌ని అభినందించారు.

ఈ లోకానికి యేసే రక్షకుడు

ఎంపీ వల్లభనేని బాలశౌరి

విశాలాంధ్ర-ఘంటసాల: ఈ లోకానికి ఏసుక్రీస్తు రక్షకుడని వల్లభనేని బాలశౌరి అన్నారు. మండల పరిధిలోని దిరిశం వాని గూడెంలో సెమీ క్రిస్మస్, సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అమ్మానాన్న ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీ బాలశౌరి ప్రసంగిస్తూ ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు బోధనలే అనుసరణీయమని దానికి గుర్తుగానే క్రిస్మస్ పండుగ జరుపుకుంటారన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని నీకున్న దానిలో నీకంటే పేదవారికి సహాయం చేయాలని పాపులను రక్షించడానికి తన రక్తం ధారపోసిన పరిశుద్ధుడు ఏసుక్రీస్తు అని ప్రతి ఒక్కరూ ఆయన బోధలు అనుసరించాలన్నారు మహానేత డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి తనయుడు వైఎస్. జగన్మోహన్ రెడ్డి పేదల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉన్నత పదవులు ఇవ్వటంతోపాటు ఆయా వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. భగవంతుని ఆశీస్సులతో జగన్మోహన్ రెడ్డి మంచి ఆరోగ్యం కలిగి ఉండి పది కాలాలపాటు ప్రజలకు సేవ చేయాలన్నారు. ప్రజా సేవ చేస్తూ మదర్ థెరిస్సా ప్రపంచంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, సేవా మార్గంలో పయనిస్తున్న అమ్మనాన్న ట్రస్ట్ నిర్వాహకులు కొడాలి భక్త పాల్, కొడాలి భక్త విజయంలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన కేక్ ను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుతో కలసి ఆయన కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, టిడ్కో డైరెక్టర్ చిన్నారి, ఎంపీపీ వేమూరి రజనీ కుమారి, జడ్పీటీసీ సభ్యులు తుమ్మల మురళీకృష్ణ, వైసీపీ మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావు, వైస్ ఎంపీపీలు కుంపటి నాగేంద్రబాబు, మాదెం నాగరాజు, వైసీపీ నాయకులు వేమూరి ప్రవీణ్, పాలా సోమేశ్వరరావు, దిరిశం పిచ్చేశ్వరావు, కుంపటి శరత్ బాబు, తాడికొండ సాయి తేజ, చికినం బాలాజీ, పీఏసీఎస్ చైర్ పర్సన్లు గల్లా గిరీష్, తాతినేని వెంకట కృష్ణారావు, సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు. తొలుత గ్రామ ప్రధాన వీధుల్లో జారీ ర్యాలీగా ఎంపీ, ఎమ్మెల్సేలను డప్పువాయిద్యాలతో సభా వేదిక వద్దకు తీసుకొచ్చారు.

నగరంలో ఆరియానా గ్లోరీ సందడి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : బందర్ రోడ్ లోని చందన గ్రాండ్ లో క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన కలెక్షన్‌ను సినీనటి అరియానా గ్లోరి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వివిధ రకాల వస్త్రాలను పరిశీలించడంతోపాటు వాటి ధరల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరియానా గ్లోరీ మాట్లాడుతూ తన చిన్నతనంలో క్రిస్మస్ పండుగను తాను ఎంతో సంతోషంగా జరుపుకునే దానిని అని ఆ జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేని అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా చందన గ్రాండ్ లో వైవిధ్యంగా వేడుకలు నిర్వహించడంతోపాటు వివిధ రకాల కలెక్షన్స్ తక్కువ ధరకే ప్రజలకు అందించడం శుభపరిణామని ఆమె పేర్కొన్నారు. పలు రకాల వస్త్రాలు నగరవాసులను ఎంతగా ఆకట్టుకునే విధంగా ఉన్నాయని కుటుంబ సమేతంగా చందన గ్రాండ్ లో షాపింగ్ చేయాలని ఆమె నగరవాసులను కోరారు. తదనంతరం చందన గ్రాండ్ నిర్వాహకులు మాట్లాడుతూ క్రిస్మస్ వేడుక చేసుకోవటమంటే సాధారణంగా కారోల్స్ పాడటం, నోరూరించే స్వీట్లను రుచి చూడటం , బహుమతులను వెంట తీసుకువచ్చే శాంతా కోసం వేచి చూడటం కనిపిస్తుంటుందని చెప్పారు.మరి ఫ్యాషన్ సంగతి కి వస్తే ఫెస్టివల్ సీజన్ కోసం తాము ప్రత్యేకంగా కలెక్షన్ తీసుకురావడంతో పాటుగా వైభవంగా క్రిస్మస్ వేడుకలను కూడా ప్రారంభించామని వెల్లడించారు. ప్రతిఒక్కరికీ ఒకటి అనిపించే రీతిలో ఈ వేడుకలు ఉంటాయని, షాపింగ్ పరంగా నగరంలో మునుపెన్నడూ చూడని రీతిలో ఈ వేడుకలు జరుగుతాయని,ఈ వేడుకలను బిగ్‌బాస్ ఫేమ్ అరియానా గ్లోరీ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

వ్యర్థాల సాగు అడ్డుకోవటం సాధ్యం కావటం లేదు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేపలసాగు నిషేదిత ప్రాంతం(నాన్ ఆక్వాజోన్)గా గుర్తించిన విస్సన్నపేట మండలంలో కోళ్ల వ్యర్థాలతో సాగుతున్న చేపల సాగును అడ్డుకోవటం సాధ్యం కాని పనిగా అధికారులు వెల్లడించటం సంచలనం కలిగిస్తోంది. విశాలాంధ్ర దినపత్రికలో ఈ విషయమై శనివారం కథనం వచ్చిన విషయం పాఠకులకు విధితమే. స్పందించిన తహశీల్దారు కె.లక్ష్మి సిబ్బందితో సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించినట్లు తెలిపారు. చేపలను సాగు చేస్తున్న యజమానిని విచారించి, వ్యర్థాలను తొలగించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వ్యర్థాలన్నింటినీ తొలగించినా, విస్సన్నపేటలో పెద్దఎత్తున సాగుతున్న చికెన్ దుకాణాల యజమానులు చెరువుల్లో వ్యర్థాలను వేస్తున్నట్లు సంబంధిత యజమాని తెలిపారని పేర్కొన్నారు. వీటిని అడ్డుకోవటం తన వల్ల కావటంలేదని ఆయన తెలిపినట్లు వివరించారు. చేపలసాగుకు ఉన్న అనుమతులపై విచారణ, వ్యర్థాల వినియోగంపై మత్స్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవలసి ఉందని ఆమె అన్నారు. ఆక్వాజోన్‌గా కొనసాగుతున్న కృష్ణాజిల్లాలో సైతం ప్రభుత్వం ఇప్పటికే కోళ్ల వ్యర్థాలతో చేపలసాగును నిషేదించిన విషయం తెలిసిందే. దీనికి తోడు విస్సన్నపేట మండలంలో నిషేదించిన కొన్నిరకాల చేపలను కూడా సాగు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పర్యావరణానికి తీవ్రంగా నష్టం కలిగించే ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే చొరవ తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ప్రజల గుండెచప్పుడు సీఎం జగన్

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రజల గుండెచప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను చల్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ శాఖ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల ఎడల రాజకీయాలు చూడకుండా.. పార్టీలు చూడకుండా పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వాటిని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్న ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు.

వైసీపీ జిల్లా కార్యదర్శి, విజయవాడ

సెంట్రల్ నియోజకవర్గం ఇన్చార్జి కడవకొల్లు నరసింహ రావు మాట్లాడుతూ మహా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు, రైతులకు, విద్యార్థులకు, కళాశాల యాజమాన్యాలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు . కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూరి గోవర్ధన్, యూత్ ప్రెసిడెంట్ వెనిగళ్ళ తారక జగదీష్, పాగోలు, వక్కలగడ్డ సర్పంచ్లు తోట శ్రీనివాసరావు, వల్లూరు ఉమా, పార్టీ చల్లపల్లి మండల ఇన్చార్జి నరసింహారావు, పార్టీ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్ తదితరులతోపాటు నియోజకవర్గంలోని అవనిగడ్డ, చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల, నాగయలంక, కోడూరు మండలాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

రక్తదాన శిబిరానికి విశ్లేష స్పందన లభించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో పాటు విద్యార్థులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేశారు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సాగిన ఈ శిబిరంలో సుమారు 200 మందికి పైగా తమ రక్తాన్ని దానం చేశారు.

సంక్షేమానికి చిరునామా సీఎం జగన్ : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్రమైనా దేశమైన అభివృద్ధి చెందాలంటే విద్యావంతులే కారణమని దానికి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ , నాడు-నేడు కార్యక్రమాల చిరునామాయే ని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. బుధవారం తాడంకి మంటాడ సెంటర్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ పార్టీలకు కతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామ సచివాలయ వార్డులు తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని నాడు నేడులలో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చిన గొప్ప విద్యావేత్త ని అన్నారు. ముఖ్యమంత్రి ముందుచూపుతో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు లాప్టాప్ లు ఇవ్వటం విద్యాభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. తొలుత మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజా వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ గంజాల సీతారామయ్య వైసిపి నాయకులు యేనుగు మస్తాన్రావు మారపాక మహేష్ శాంతి వెంకటేశ్వరరావు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు. తాడంకి ఉన్నత పాఠశాల విద్యార్థులు చాటులపై ముఖ్యమంత్రి చిత్రపటం వేసి శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షేమ ప్రదాత జగన్ : ఎమ్మెల్యే వంశీమోహన్

విశాలాంధ్ర-గన్నవరం : పేద ప్రజల సంక్షేమ ప్రదాత మన సియం జగన్ మోహన్ రెడ్డి అని గవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అన్నారు.బుధవారం గన్నవరం మార్కెట్ యార్డ్ లో సియం జగన్ మోహన్ రెడ్డి జన్మది సందర్భం 100 కె జీల కెకెను ప్రజా ప్రతినిధులు నాయకుల ప్రజలు సంక్షములో కేక్ కట్ చేసి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గన్నవరం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ చెర్మాన్ రమిశెట్టి.అంజనికుమారి, వైఎస్ చెర్మాన్ నాగ బోయిన బాల మధుర శ్రీ,సభ్యులతో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వంశీ మోహన్ మాట్లాడుతూ పార్టీకి కష్టపడిన వారికి వైసీపీ లో గుర్తింపు ఉంటుందన్నారు.నాకు రెండు ప్రభుత్వాలలో పనిచేసే అవకాశం వచ్చిందని అన్నారు.గత ప్రభుత్వం ఆదాయం కన్నకోవిడ్ పరిస్థిలో ఆదాయం తగ్గిన సంక్షేమ పదాకాలు సమర్ధవంతంగా అందించినా సియం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని అర్జీలు పెట్టిన సంక్షేమ పథకాలు అందే పరిస్థి లేదని అన్నారు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో కడుపు మంట తప ఏమిలేదని విమర్శించారు . 45 ఏళ్ల రాజకీయ జీవితం లో కొడుకును గెలిపించుకోలేని చంద్రబాబు అని ఎద్దేవా చేశారు . ఇదేమి కర్మ అనేది కార్యక్రమం టిడిపి పార్టీకి వర్తిస్తుందనిఅన్నారు. నిజానికి చంద్రబాబు రాష్టానికి పట్టిన కర్మ అనిపిస్తోందన్నారు. సియం సహకారంతో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కన్నా మననియోజకవర్గంలో ఎక్కువ పేదలకు ఇళ్ళు పంపిణీ చేశామన్నారు..సియం చేసిన మంచి పనులు ప్రజలలోకి తీసుకొని వెళ్లాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో అవనిగడ్డనియోజకవర్గా పరిశీలకులు కొమ్మ కోట్లు,రాష్ట్ర గౌడ్ సంఘం చెర్మాన్ మాదు శివరామకృష్ణ, రాష్ట్ర నాటక డైరెక్టర్ నక్కా గాంధీ, రాష్ట్ర లీడకా చెర్మాన్ కోనేరు సత్య ప్రియ , రమిశెట్టి. వెంకటేశ్వరవు, జపిటిసి సభ్యులు ఎలిజబెత్ రాణి యంపీపీ అనగాని రవి,యండి గౌసాని,సర్పంచులు చేబ్రోలు లక్ష్మీ మోనిక,శిరీష ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూచిపూడిలో జగన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మొవ్వ మండలంలో అధికార పార్టీ శ్రేణులుఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగానే కూచిపూడిలో ఎంపీటీసీ వెలగం రమణ పర్యవేక్షణలో నిర్వహించిన వేడుకలకు అధికార పార్టీ నాయకులు పలువురు పాల్గొని కేక్ కట్ చేసి లడ్డూలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ సభ్యుడు వెలగం శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు లంకపల్లి సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు వలివేటి దుర్గ నాగేశ్వరరావు, కొడాలి మురళి, భవిరిశెట్టి సాంబశివరావు, మల్లేశ్వరరావు, వినుకొండ శివరామకృష్ణ, పంచాయతీ సభ్యుడు కాకర్ల వాసు, బోరుకాటి రామరాజు, రత్తయ్య తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జన హృదయనేత జగన్నన పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర- పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలంలో ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లో తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ సెంటర్. సత్రం సెంటర్. డౌ సెంటర్. పంచాయతీ కార్యాలయం లో మండల పరిషత్ కార్యాలయం లో కేక్ లు కట్ చేసి చి న్నా రులకు పంపిణీ చేశారు. అలాగే తిరుపతమ్మ ఆలయం వద్ద వృదులకీ యో చకులకు జగ్గయ్యపేట మార్కెట్ యాడ్ డై రెక్టర్ తమ్మిశెట్టి. సోమయ్య. బి సి నాయకులు డెరంగుల శ్రీను ల సౌ జన్యం తో దుప్పట్లు మండలవైసీపీ నాయకులు ఊట్ల. నాగేశ్వ ర రావు ఎం పిపి. గాంధీ. జెడ్ పి టీ సి నాగమణిఆలయ చై ర్మన్. ఇంజం. కేశవరావు.చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎం పిపి. మార్క పూడి. గాంధీ. జెడ్ పి టీ సి. ఊట్ల. నాగ మణి. సర్పంచ్ వేల్పుల. పద్మ కుమారి. మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు లుజగన్మోహనరెడ్డి మరెన్నో జరుపుకోవాలని కోరుతూ పే దప్రజ కోసం వారి కష్టలు తిరేదాకా ప్రజల కోసం వారి సమస్యలు పరిష్కరించే వరకు కృషి చేయాలని.అయన పాలనల్లో ప్రజల కోసంఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తున్నారని రాబోవు రోజులల్లో కూడా మళ్ళీ ముఖ్య మంత్రి గా ప్రజలు ఎన్నుకోవడం జరుగుతుంది అని ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు. అలాగే ఇలాంటి పుట్టినరోజు లుప్రజలమధ్యలో మరెన్నో జరుపుకోవాలి అన్ని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు ఊట్ల. నాగేశ్వర రావు. రాష్ట్ర వైసీపీ నాయకులు వేల్పుల. రవికుమార్. సొసైటీ అధ్యక్షులు గింజుపల్లి. నరసింహారావు.మాజీ అధ్యక్షులు. నల్లపునేని. వెంకటనారాయణ.కొల్లా. రఘు రామయ్య. గ్రామ వైసీపీ అధ్యక్షులు. కాకాని. హరి. ఎంపిటిసి స్రవంతి . మై నింగ్ శాఖ డై రెక్టర్. బత్తుల. రామారా వు. తమ్మిశెట్టి. సోమయ్య. డెరంగుల. శ్రీను.బొమ్మి. రాణి.నరెడ్ల. కిశోర్.ప్రభుత్వ ఉద్యగులు. సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

దబ్బాకుపల్లిలో ఘనంగా సీఎం జగన్ జన్మదినం

విశాలాంధ్ర-వత్సవాయి: మండలంలోని దబ్బాకు పల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సీఎం చిత్రపటానికి 50 లీటర్ల పాలతో పాలాభిషేకం చేశారు. తమ నేత జన్మదిన సందర్భంగా గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి.. గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొట్టే సునీల్ సీఎం చిత్రపటానికి తిలకం దిద్దారు.... ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ సోమ నవీన్, సునీల్, గోపి, నర్సింహారావు, రాముడు, బద్రి, రాజు, జహిర్, జడ్డు నరసింహారావు, చందు, నిమ్మకాయల చందు, గౌస్, కిట్టు, కాటంరాజు, సైదులు, తాళ్లూరి గోపి తదితరులు భారీస్థాయిలో పాల్గొన్నారు....

మహిళ సర్పంచుల ఆధ్వర్యంలో సీఎం జన్మదినం

విశాలాంధ్ర-గన్నవరం : ఎపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి 50 వ పుట్టిన రోజు సందర్భంగాబుధవారం గన్నవరం ఎమ్మెల్యే ఆఫీసు నందు మహిళ ప్రజా ప్రతినిదులు కేకు కట్ చేయటంజరిగింది. ఈ సందర్భంగా గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజా బెత్ రాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో మహిళలు అభివృద్ధి చెందటానికి అనేక పథకాలు ప్రవేశ పెట్టారు. ఆ పథకాలు రాజికియలతో,కులం, మతం,తో సంబంధం లేకుండా పేద ప్రజలందరికీ అందేటట్లు అమలు చేస్తున్నారు మనపిల్లాలకు ఇంగ్లీష్ మీడియం విద్యను,మరియు అమ్మవడి లాంటివి అనేక పథకాలు పెట్టారు ఈ కార్యక్రమంల లో విజయవాడ రూరల్ ఎంపీపీ చేన్ను ప్రసన్న లక్ష్మి ,ఉంగుటూరు ఎంపీపీ వడ్లమూడి సరోజినీ,లేదర్ పార్క్ కార్పొరేషన్ డైరెక్టర్ కోనేరుసత్యాప్రియ,రమవర్పుడు గ్రామ సర్పంచ్ వరి శ్రీ దేవి , కేశరపల్లి సర్పంచ్ చేబ్రోలు లక్ష్మి మౌనిక, గన్నవరం సర్పంచ్ నీడమర్తి సౌజన్య , తెంపల్లి సర్పంచ్ కోలుసు శిరిష గారు,చినవుటపల్లి సర్పంచ్ గోగులముడి విజయ లక్ష్మి ,గోల్లనపల్లి సర్పంచ్ గణపవరపుశాంతి విరపనేనిగుడెం సర్పంచ్ అరెపల్లి జేజేమ్మ విరపనేనిగుడేంఎంపీటీసి నందిపాటి పద్మ ,వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని తోటమాల గ్రామంలో మన రాష్ట్ర సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినోత్సవ సందర్భంగా వై సిపి నేతలు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన 50 కేజీల భారీ కేకును తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిధి కట్ చేసి సీఎం జగన్ మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు, అలాగే గంపలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, రామ్మోహన్ థియేటర్లో సీఎం జన్మదిన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు కే శామ్యూల్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు సిహెచ్ నర్సారెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి, ఎమ్మార్వో జి బాలకృష్ణారెడ్డి, పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం ప్రధాన సెంటర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ పందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెడ్డిగూడెం జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర మరిన్ని సంక్షేమ పథకాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా రెడ్డిగూడెంలో రక్తదానం శిబిరంను ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయుల తో కలసి ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బలగాని తిరుపతిరావు, సర్పంచ్ మల్లాది రాణీ, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, ఎంపీటీసీ కుప్పిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరెడ్డి, నాయకులు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, పాటిబండ్ల సత్యం, ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, గోగుమూడి రవీంద్రరెడ్డి, సర్పంచ్‌లు నూనె అప్పిరెడ్డి, తోటకూర రవి, రామెళ్ల బాబురావు, మతాంగి వెంకటేశ్వరరావు, ఒగ్గు జమలారెడ్డి, అట్లూరి శ్రీనివాసరావు, భీమిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరమళ్ల సుధాకర్, మాజీ ఎంపీపీ మైలమాల కాంతారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సుదీర్ కో ఆప్షన్ సభ్యులు షేక్ గాలి సాహెబ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన జగన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : రాష్ట్రంలో అన్ని రంగాలలోనూ సంస్కరణలను అమలు చేస్తూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి జన నేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విశేషంగా కృషి చేస్తున్నారని విజయవాడ రూరల్ మండలం నున్న పాల సంఘం అధ్యక్షుడు బొంతు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గతంలో ఎన్నడూ తెలియని, చూడని జనరంజక పాలనను అందిస్తున్నారన్నారు. అలాంటి నేత భవిష్యత్‌లో మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవడంతోపాటు పది కాలాలపాటు రాష్ట్రానికి సిఎంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నున్నలో వైసిపి రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు డాక్టర్ దుట్టా రామచంద్రరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ యార్లగడ్డ వెంకట్రావు వర్గీయుల ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ విగ్రహం వద్ద జగన్ జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. తొలుత నాయకులు మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇటీవలే ఓటు హక్కు పొందిన యువకులు ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును పాల కేంద్రం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి కట్ చేశారు. అనంతరం వైసిపి మాజీ కన్వీనర్ భూముల బాల శేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సిఎం జగన్ విశేషంగా కృషి చేస్తున్నార న్నారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేసిన ఏకైక రాష్ట్రం ఎపి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడు పెయ్యల రాజా, యూత్ నాయకులు రావిచర్ల సురేష్, పెయ్యల నాగరాజు, భూక్యా శ్రీను నాయక్, పార్టీ నాయకులు దేవగిరి రంగారెడ్డి, అవుతు నాగిరెడ్డి, యర్రారెడ్డి కోటిరెడ్డి, మిల్లు నాని, ఉయ్యూరు రాజశేఖర్, బొంతు సాంబిరెడ్డి, హుస్సేన్, ఆరేపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో భారీ అన్నదానం నిర్వహించారు.